## టెట్ – పేపర్ 1

# మూర్తిమత్వం (Personality)

1. పర్సోనా అంటే?

ఎ) నాటకాల్లో వేషగాడు వేసుకునే దుస్తులు  బి) నాటకాల్లో వేషగాడు వేసుకునే ముసుగు

సి) నాటకాల్లో వేషగాడు వేసుకునే ఆభరణాలు  డి) పైవన్నీ

2. వక్తులను వారి చిత్త వృత్తులను బట్టి 4 రకాలుగా వర్గీకరించినవారు?

ఎ) క్రెష్‌మర్  బి) షెల్డన్  సి) ఫ్రాయిడ్  డి) హిపోక్రెటస

3. ఇడ్ లక్షణం?

ఎ) మానవ మర్యాదలు దీనికి తెలియవు  బి) పాశవికమైన విశృంఖల ప్రవృత్తి

సి) స్వార్థపరమై, సంఘ వ్యతిరేకమై ఉంటుంది  డి) పైవన్నీ

4. తప్పు చేసినప్పుడు నేరం చేశాను అనే భావనను వ్యక్తిలో కలిగించేది?

ఎ) అహా  బి) అధ్యహం  సి) అచిత్తు  డి) దమనం

5. రాము అనే విద్యార్థి రాజును ఒక ప్రశ్నకు సమాధానం అడిగినప్పుడు రాము కోపిష్టి గుణం కలిగి ఉన్నాడు. హిపోక్రెటస్ ప్రకారం ఎలా పిలవవచ్చు?

ఎ) శ్లేష్మ ప్రవృత్తి  బి) పైత్య ప్రవృత్తి  సి) ఔత్సాహికులు  డి) విషణ్ణువు

6. ఒక వ్యక్తిని డబ్బు ఉన్న గదిలో ఉంచితే, ఆ వ్యక్తి డబ్బు తీసుకోకపోతే నిజాయితీ ఉన్నట్లు, తీసుకుంటే నిజాయితే లేనట్లు అంచనా వేస్తారు. మూర్తిమత్వ అంచనా వేసే పద్ధతి?

ఎ) వైఖరి మాపని  బి) శోదన సూచిక  సి) మూర్తిమత్వ శోధక  డి) సన్నివేశ పరీక్ష

7. మూర్తిమత్వాన్ని అంచనా వేయడంలో శ్రేష్ఠమైన పద్ధతి?

ఎ) ప్రక్షేపక పరీక్షలు  బి) మూర్తిమత్వ శోధికలు సి) పరిపృచ్ఛ  డి) సన్నివేశ పరీక్షలు

8. ఇడ్‌లో పుట్టే చెడు కోర్కెలకు ఈగో అదుపు చేయడానికి ప్రధాన కారణం?

ఎ) ధైర్యం లేకపోవడం  బి) అసమర్థత

సి) ఆర్థిక అసహాయత  డి) సాంఘిక నియమాలు

9. ఇంటికి వేసిన తాళాన్ని పదే పదే లాగి చూసే వారిలో సాడీ రుగ్మత ఏ రకానికి చెందినది?

ఎ) అవసన్న ప్రతిచర్య  బి) విరక్త ప్రతిచర్య

సి) అనియంత్రిత నిర్బంధ ప్రతిచర్య  డి) హిస్టీరియా

10. వాసు అనే విద్యార్థి వార్షిక పరీక్షలో పాసవ్వాలని పక్క విద్యార్థి నుంచి కాపీ కొడుతూ తప్పని తెలుసు. దీని వైఫల్యానికి కారణం?

ఎ) ఇడ్  బి) ఈగో  సి) లిబిడో  డి) సూపర్ ఈగో

11. సమాజంలో, ఆచార సంప్రాదాయాలు, మూఢ నమ్మకాలు, మతాలు, మొదలగు వాటి వెనుక ఉన్నది?

SAKSHI

ఎ) అంతరదృష్టి అభ్యసనం బి) యత్న-దోష అభ్యసనం
సి) కార్యసాధక నిబంధనం డి) నిబంధనం

12. పల్లవి అనే అమ్మాయి ఒక బొమ్మను పగులగొట్టి ఆనందపడటం మూర్తిమత్వంలో సిగ్మండ్ సూత్రం?
ఎ) వాస్తవిక సూత్రం బి) ఆదర్శాల సూత్రం సి) ఆనంద సూత్రం డి) లిబిడో సూత్రం

13. సిరా మరకల పరీక్షలో ఉన్న కార్డుల సంఖ్య?
ఎ) 20 బి) 31 సి) 10 డి) 30

14. బొమ్మను చూసి కథను చెప్పవలసిన పరీక్ష?
ఎ) థియాటిక్ పరీక్ష బి) C.A.T. సి) వాక్యపూరణ పరీక్ష డి) సంసర్గ పరీక్ష

15. వరకట్నం తీసుకున్న వ్యక్తి వరకట్న నిర్మూలన గురించి ప్రసంగాలు చేయడం?
ఎ) ప్రతిగమనం బి) పరిహారం సి) ప్రాయశ్చిత్తం డి) వ్యక్తీకరణం

16. అచ్యుత్ ఆటస్థలానికి వెళ్లి ఆడుకోవాలని ఉన్నా దెబ్బలు తగిలించుకుంటాడని తల్లి వెళ్లనీయకపోవడం వల్ల అతను కుంఠనానికి గురయ్యాడు. అతనికి కుంఠనాన్ని కలిగించిన కారకం?
ఎ) అంతర్గతమైనది బి) శారీరకమైనది సి) మానసికమైనది డి) సాంఘీకమైనది

17. ఒక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు ఆ పాఠశాల పేరు చెప్పి గౌరవాన్ని పెంచుకోవడం అనేది?
ఎ) ప్రక్షేపణం బి) విస్తాపనం సి) స్వైరకల్పన డి) తదాత్మీకరణం

18. ఒక వ్యక్తిలోని దయ దాక్షిణ్యం ఏ లక్షణాంశం?
ఎ) కేంద్రా లక్షణాంశం బి) ప్రాథమిక లక్షణాంశం
సి) మాద్యమిక లక్షణాంశం డి) సగటు లక్షణాంశం

19. వ్యక్తి చతురుడుగా గుర్తించబడటానికి కారణం?
ఎ) అధివృక్క గ్రంథి బి) థైరాయిడ్ గ్రంథి సి) పీయూష గ్రంథి డి) బీజ గ్రంథులు

20. అప్పు తీర్చనివాడు తప్పించుకుని తిరగడం?
ఎ) సానుభూతి బి) ఉపసంహరణ సి) నిరాకరణ డి) ప్రతిచర్యా నిర్మితి

21. డీఎస్సీలో ఉద్యోగం పొందిన వ్యక్తి సంతోషంగా ఉండక ముభావంగా ఉండేవారిని?
ఎ) అంతర్వర్తనులు బి) ఉభయ వర్తనులు సి) బహిర్వర్తనులు డి) నిరాశ వర్తనులు

22. వ్యక్తి గురించి పూర్వం ఏర్పడ్డ అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని మాపనం చేయడం?
ఎ) ప్రవృత్తి దోషం బి) ఔదార్య దోషం సి) పరివేశ ప్రభావం డి) విశేష ప్రభావం

23. ఒక వ్యక్తిలో కోప, నిరాశలకు కారణం?
ఎ) ఉపగమ - ఉపగమ బి) పరిహార - పరిహార
సి) ఉపగమ - పరిహార డి) ద్వి ఉపగమ - పరిహార

24. రోషాక్ సిరామరక పరీక్షలో Hd సూచించే అంశం?
ఎ) మానవ రూపం బి) మానవ భాగం సి) పెద్ద భాగం డి) ప్రకృతి ఆకారం

25. సినిమాలో కథానాయిక అప్పటికే వివాహమైన కథానాయకున్ని ఇష్టపడితే అద్దంలో ఆమె అంతరాత్మ ఆమెను హెచ్చరించడం దేనికి సూచిక?

ఎ) ఇడ్ – ఈగో మధ్య సంఘర్షణ బి) ఇడ్ – సూపర్ ఈగో మధ్య సంఘర్షణ

సి) ఈగో – సూపర్ ఈగో మధ్య సంఘర్షణ డి) లిబిడో – ఇడ్ మధ్య ఘర్షణ

26. మనోసాంఘీక వికాస సిద్ధాంతంలో – సన్నిహిత్వం – ఏకాంతం అనే మనోసాంఘీక క్లిష్టపరిస్థితులు గల వికాస దశ?

ఎ) ఉత్తర శైశవం బి) పాఠశాల దశ సి) కౌమార దశ డి) పూర్వ వయోజన దశ

27. భార్యా బాధితుడైన వ్యక్తి తన బాధను వ్యక్తపరచడం?

ఎ) సానుభూతి బి) ప్రక్షేపణం సి) వ్యక్తీకరణ డి) విస్తాపనం

28. తరగతిలో ఉపాధ్యాయుడు విద్యార్థుల ప్రతినిధిని నియమించడంలో ఉపయోగపడేది?

ఎ) ప్రజ్ఞా పరీక్ష బి) శారీరక పరీక్ష సి) సోషియోగ్రామ్ డి) సిరామరకల పరీక్ష

29. కాపీ కొట్టే విద్యార్థిని ఎందుకు కాపీ కొట్టావు అని అడిగితే నాతో పాటు అందరూ కొడుతున్నారు అని చెప్పడంలో ఉపయోగించిన రక్షకతంత్రం?

ఎ) హేతుకీకరణం బి) ప్రక్షేపణం సి) స్వైర కల్పన డి) విస్తాపనం

30. ఒక విద్యార్థి బడికి వెళ్తున్నప్పుడు వర్షం పడుతుంది. ఆ విద్యార్థిలో కలిగిన ఆటంకం?

ఎ) శారీరక ఆటంకం బి) మానసిక ఆటంకం సి) భౌతిక ఆటంకం డి) పరిసరాల ఆటంకం

**జవాబులు**

1) బి 2) డి 3)డి 4) బి 5) బి 6) డి 7) సి 8) డి 9) సి 10) బి11) డి12) సి13) సి14) ఎ 15) సి16) సి17) డి18) బి19) సి20) బి21)ఎ 22) సి 23) బి 24) బి 25) సి 26) డి 27) సి 28) సి 29) బి 30) సి